# వినాయకుని రిక్వెస్టు.

సూటుకేసు (Suit) కొని, సిజరుసిగరెట్టు నోట్లో పెట్టుకొని, ఒకచేత్తో ఫ్లాస్కు Flask తో కాఫీ, రెండోచేత్తో గొడుగు పట్టుకొని ఓ Urgent Business మీద బ్రహ్మలోకం పోయా బ్రహ్మదేవుడి దగ్గరకి. వెళ్లేసరికి సరిగ్గా తొమ్మిదయింది. ఇంకా తాతగారు (బ్రహ్మ) చతుర్వేదాలూ అనర్గళంగా పారాయణచేస్తూన్నట్టు భోగట్టా తెలిసింది. అంచేత waiting room లో కుర్చీమీద కూలబడ్డాను. కప్పుకాఫీ పుచ్చుకొని కారాకిల్లీ బిగించి, గాలికోసం పచారుచేస్తున్నాయిటూ అటూనూ.

ఇంతలో పొత్తిగావంచా, పైమీద ఓగాంధీటవల్ కళ్ళకు సులోచనాలు (8 కళ్ళకూనూ) తగిలించి పావకోళ్ళు చప్పుడు చేస్తూ waiting room లో కొచ్చేసరికి, చటుక్కున సర్దుకొని, "తాతగారూ! నమస్కార"మన్నా నేను. ఎగాదిగా నాలుగుమార్లు చూచి "ఓహో! నీవే [illegible]ోన్! వచ్చేవా!! కాని Sorry నేనిప్పుడు అర్జంటుపనిమీద కైలాసం వెల్తున్నా మాతమ్ముడు(ఈశ్వరుడు) దగ్గఱకు. అంచేత నాకు టైం (Time) లేదు! మరోసారి వచ్చేవా అంటే నీపని పరిష్కారం చేస్తా!" అని తాతనేసరికి "అయ్యో! వెధవ శకునం వచ్చింది. రౌండ్ హెడ్ (Round head) వీళ్లు శకునాల కోసమే పుట్టినట్టువుంది. అబ్బబ్బా! తినేస్తున్నారు చీడపురుగుల్లా! అంచేతా అన్నారు పెద్దలు ఎందుకొమెదవన్న......బాలవిధవనుగన్న...... బ్రహ్మకైనవచ్చు ప్రాణహాని! ఇంకా నయమే అంటూ తలపోసేను. మళ్ళా ఆలోచించా. మన జర్నీ (journey) సార్థకం చేసుకోవాలని. చిన్న గొంతుకతో, "తాతగారూ! నేకూడా వస్తే ఏమయినా Objection (అటంకం) ఉందాయేంటి! నాకు ఎన్నాళ్ళ నుంచో కైలాసం చూద్దాం అని సరదాఉంది! ఎప్పుడూ తటస్థంఅవలే. నన్ను మీరెలాగైనా తీసికెళ్ళక తప్పదు! మరిమీ చిత్తం!" అని అనేసరికి నావినయ విధేయతలకు సంతోషించి, "ఆలాగేనోయ్! రా! నన్ను నుసరించి!" అన్నారు తాతగారు మొనిమిదితలలూ ఊపుతూ. మళ్ళా వెంటనే అందుకొని, "చెప్పటం మరచే! అక్కడ నీతోడివాడే విఘ్నేశ్వరుడున్నాడు. నేనున్నంతసేపూ అతనితో హస్కు వేశావా అంటే నీకూసుపోతుందిలే! వేగం బయలుదేరు! ఇంతకీ నీపుణ్యం మనుష్యమాత్రుడవైనా చాలా అదృష్టవంతుడవు! కైలాసప్రాప్తి!" అంటూ మొలనున్న పొడుం డబ్బీ తీసి మొనిమిది చిర్రాల్లో ఇంజనుకు బొగ్గు వేసారు తాతగారు. ఆపని చూచేసరికి నాకు నవ్వొచ్చింది! (ఒకటా, రెండా 8 ముక్కులు) కాని తాతగారెక్కడ Fire అవతారేమోగా అని Pocket గుడ్డ అడ్డుపెట్టుకొని మామూలుగా నిలబడేసరికి, "ఏమిటోయ్! ఆలోచిస్తున్నావ్! నాడ్రిస్సు యింతే! లే!" అంటూ హంసమీద ముందునన్ను కూచోపెట్టుకొని వెనకాలే తాను కూర్చొని వదిలేశాడు వాహనాన్ని.

......వాయువేగాల్తో కైలాసం చేరుకున్నా! అయితే ఇంతకీ నాకు Horse riding అలవాటు కనుక యేమీ భయపడటం లేదు.

సరాసరి కైలాసంలో దిగ్గానే పదిన్నరయింది నెత్తి మాడుతూంది. లుంగీలు పోసుకొని కొందరూ, పింజకట్టుల వారుకొందరు, గోచీలువారు

కొందరు, గబగబా మావైపు పరుగెత్తుకొని వస్తున్నారు. అందరి మెడల్లో లింగకాయలు, స్ఫుటంగా వీభూతి పిండికట్లూ, నుదుల్లు మధ్య గంధంబొట్లూ చంకల్లో, చిన్న గోనె జోల్లూ! ఇది వాళ్ల డ్రెస్సు. "ఇదంతా శైవమతమే అనుకున్నా. వారందరూ తాతగారికి దండాలుపెట్టేరు. నాక్కూడా కొన్ని దొరికేయి లెండి! ఓఅందరూ అర్పించేరు నమస్కారాలు. నన్నూ,నావాలకాన్నీ చూచి, దంగైపోయి ఒకరినొకరు నవ్వుకొంటూ భయపడుతూ, దూరంగా పోతున్నారు అడవి మనుష్యుల్లా............

నేను, తాతిగారూ రమారమి ఓఫర్లాంగు నడచేం. ఇంతలో తెల్లగా ఎత్తుగాఉంది ఆస్థలం కనపించింది. దానిమీా దారుకుర్చీ లున్నాయి. రెండిటిమీాద యీశ్వరుడు, పార్వతి కూర్చొని ఏదో (భార్యాభర్తలుగదా! ) లోకాభిరామాయణం చెప్పుకుంటున్నారు. మధ్యమధ్య నవ్వులు కూడాను... ............ ......

తాతగా రెళ్లేసరికి, తిమ్ముడు, మరదలు సాష్టాంగ పడ్డారు. తాత:—"కుశలీభవ!" ఈశ్వరుడు:— "ఇట్లు రావటానికి కారణమేమిటి?" తాత:—"నాకో చిన్న కార్యం ఉంది. కాని యిదుగో యితను (నన్ను చూపించి) భూలోకాన్నుంచి నాదగ్గర కోపనిమీా దొచ్చాడు. నేనితన్నిక్కడకు తీసికొచ్చా. యేడి కుర్రాడు గణపతి యితనికి చూపించు. అనేసరికి "ఏమండీఅని నన్నుపిల్చి, కొద్దిదూరం తీసికెళ్ళి అచ్చట కుర్చీమీాద కూర్చున్నతనికి, "బాబూ! యితన్ని మర్యాద చేయవోయ్!" అని నన్ను Introduce చేసి దాటితీసే డీశ్వరుడు......

నేను:—గుడ్ మార్నింగ్ సార్! (Good morning sir !)"

వినా:—గుడ్ మార్నింగ్! కమాన్ (come on) and take this seat "అంటూ ఓకుర్చీ చూపించెడు. నేనా కుర్చీమీాద కూర్చొని జేబులోంచి ఫ్లాస్కు తీసి, "ఏమండీ! One cup కాఫీ తీసుకుంటారా!"

వినా:—"నాకు అలవాటు లేదండీ! అదీకాక నేమొుగమాటస్తుణ్ణీకాను. ఉన్నదీ లేందీ కూడా ఊర్చేగలను. అంటూ జంకకుండా ఆతొందాంలో పీల్చేశాడు కప్పుకాఫీని! నేకూడా కాఫీ కొంచెం యుం,టు పుచ్చుకొని, కిల్లీ, సిగరెట్టు అతని కాఫర్ (Offer) చేస్తే, "అయ్యా నేను బాచిలర్ను గానా!" అనేసరికి నాకు నవ్వొచ్చి, "సార్! ఆకాఫీ తాగొచ్చా! ఇది కూడదా మరేం అనుకోకండీ! మీారు దేవుళ్ళు క్షమించాలి అడిగేనని! బాచిలర్ అయితే భయమేమిటి!"

వినా:—"అయ్యా కాఫీకి తప్పులేదు! ఎంచేతంటారా! అది పానీయం దాహం తీరుతుంది కొంతవరకు! అంతేకాని అందులో గుణం యేమీా లేదు. మీారు మిక్కిలి శరీరానికి నష్టంకూడాను! కాని ఆకిల్లీమాత్రం బ్రహ్మచారివెయ్యొచ్చునా? అందులోనూ నేను అస్ఖలితవు బ్రహ్మచారిని. తాంబూలం చూడేకూడదు!

నేను:—"అయ్యా! మాలోకంలో ఆపట్టింపు లేదండీ!"

వినా:—మీాలోకంలో మరేం పట్టింపులున్నాయి బ్రహ్మచారులకు, పొద్దున్నే లేవగానే స్నానమా, సంధ్యా! ఏమీా లేకుండానే ఆటీనీళ్ళతోనే మొుగంకడుక్కొని, అవేయిన్ని తులసీతీర్థంలా, గొంతుకులో పోసుకొని, అదీచాలక క్లబ్బులో మొుంగిలి ప్లేట్లలో కడుపెక్కా మెక్కి కిల్లీలు బిగించి, సిగరెట్టు ముట్టించి, యీావీధి

250

నుంచి ఆవీధికి, ఆవీధినుంచి యీవీధికి బికారివాడిలా తిరుగుతూ ఏదైనా ఖర్మంచాలక ఓ Young beautiful widow with hair లేకపోతే IV, V ఫారాలు చదువుచున్న Girls ఓ కనబడితే, వారివెంట బట్టం, సైట్లు గొట్టటం చొక్కాలు ఫంట్లాలు, షోగ్గా, వాళ్ళు చూచినప్పుడే సర్దుకోటం, ఎంకిపాటలు, అప్పన్నపాటలు మొదలైన కామికృ్యలు పాడటం, వాళ్లెవ్వరైనా (వీరిని గమనించకుండా) దూరిపోతే, తప్పేయుందిరా!" అంటూ Right about turn అనటం, నాలుకలు చప్పరించుకోటం మామూ్మలేకదా! పిల్లికళ్లు మూస్తే జగమెల్లా చీకటన్నట్టుంది. పోనీ! మీవాళ్ళకి ఆచమనీయం అంటేయేమిటో తెలుసునా! యజ్ఞోపవీతాలు పుస్తకాలు కట్టటాని కుపయోగిస్తున్నారుగా!"

నేను:—Please Excuse me sir (నన్ను క్షమించండి!)"

వినా:—"అబ్బే! యేదో మీదమాటొస్తేఅన్నా! నాకు మాత్రం తిట్టటం సరదావాయేమిటి! దానికేంగాని నాదోచిన్న రిక్వెస్టు (Request) ఉంది. దాన్ని సావకాశంగా విని, మొదటి దేవుణ్ణికనుక నెఱవేర్చాలి!"

నేను:—దానికేముంది! తప్పకుండాను! దేవునివద్దా పేచీలు!"

వినా:—మీలోకంలో దేవుళ్ళదగ్గర పేచీలువెయ్యటం! దేవుడంటే ఖాతరు లేదుగా! అబ్బబ్బ! ఒక్కమారైనా తలవరుగా నన్ను!! సిద్ధి వినాయకుణ్ణి! అల్పసంతోషినికదా! ఏమండినామీదింత ఆగ్రహం! నాకొక్కడికేనా యీ Respect! తక్కిన వాళ్ళకూ్కడా యిలాగేఉందా! అ! అందరకి పంగనామాలు పెట్టబాపతే అనుకుంటా! మీవాళ్ళు! ఏపనికైనా, పరిధమాన్నే నన్ను పసుపుతో తయారుచేసి పూజించాలా! పసుపే మీదేశంలో సరిగ్గాదొరకటం లేదుగా! ఏయింటజూచినా ఫేసుపౌడరు (Face powder) డబ్బాలే! ఏముఖం జూచినా అదిమెత్తుకోటమే! ఇంక పసుపెక్కడ! పురోహితుడు పసుపు విఘ్నేశ్వరుడు చెయ్యాలంటే, మీరు పౌడరు వినాయకుడు చెయ్యాలంటారు! చెస్తాను! పోని అయ్యా మరోసంగతి!"

నేను:—"సార్! మరి ఆపసుపుకి కాల్దోషం వచ్చిందండి!"

వినా:—"దానికేమిటి లెండి! యెలాగో సర్దుకుంటాను! కాని నాఆటో బయోగ్రఫీ అంతా మీకు తెలిసేఉంటుంది. ఆవినాయక చవితి నాడైనా నన్ను పూజించవద్దా! ఆవేళకూడా కడుపెక్క క్లబ్బులో మెక్కి, ఖాతర్లెస్‌గా ఉరగటం కంటె నన్నుపూజిస్తే నేకోరికలు తీర్చనటయ్యా! నాకు ముట్టచెప్పవలసింది ముట్టజెప్పరూ! ఏమీలేదు! నాపుట్టిన రోజునాడుకూడా పస్తే!! అల్పసంతోషినని మొదట్న సంతోషించానే! ఆహారం పడేస్తె అనేక వరాలిస్తానే! ఏం లాడూలుకావాలా! కోవాలు కావాలా! ఉండ్రాళ్ళు! జిల్లెడుకాయలు! వరిపిండికే కలువా! ఏదో రకానికో వంద నైవేద్యంశేస్తే నాకు సరిపోవా! (ప్రతియింటా)"

నేను:—చిత్తం! తమరు చెప్పింది బాగానే ఉంది!"

వినా:—"బాగాఉందా! మరీబాగాఉందా ఇంకా మరోసంగతి! నన్ను చాలామంది వెక్కిరిస్తున్నారు! ఏనుగుతలా, బాదీలా కడుపూ, చేటల్లా చెవులు, చీపిరిలాంటి కాళ్లు, మరుగుజ్జ రూపం, జాని ఎలుకవాహనం, యేమిటిదంతా అని. "నుదుటన్ వ్రాసిన వ్రాలు తప్పదు

గదా! ........." అన్నపద్యం జ్ఞాపకం లేదు కామోలు. ఇంతకీ దేవుళ్ళని వెక్కిరిస్తే చాలా చికాకులు వస్తాయని చెప్పు! నా ఒక్కరూపే అలా ఉందా! ఏం విష్ణుమూర్తి అనేక మృగాదిఅవతారా లెత్తలే! రూపులో ఏముంది! కాని మీలోకంలో అలా వెక్కిరించటం సహజమే! మీలో మీకే తగాదాలు! ఎవడైనా నల్లమొహం కనబడితే' బ్లాక్ అండ్ కో" అని టైటిల్! ఎంతసేపూ తెల్లచర్మం గలవారే సుగుణవంతులని భ్రమిస్తారు! చాలా పొరపాటు మనుష్యుల్లాఉన్నారు! ఎక్కిన కొమ్మ నరికినట్టు వుంది మీవ్యాపారాలు!! ఇంతకీ నాబాధేదో నాది!"

నేను:—మీరు ఆఖరున శెలవిచ్చింది నిజమేనండీ! లోకంలో ఎవరిబాధ వారిదే!"

వినా:—'ఎవరిబాధ వారిదే అయినా, దేవుని requests carry out చెయ్యాలా! లేకపోతే అన్నికార్యాలు ధ్వంసాలేకదా! కనుక మరచిపోకుండా యిమారు చవితికేనా నన్ను సంతృప్తి పరచండి! కల్లీ, సిగరెట్లు, బ్రాందీ లోకం విడచి, జ్ఞాననేత్రం విప్పండి!

నేను:—"చిత్తం"

వినా:—"మరోసంగతి. ఈచంద్రుడు నాకు దిష్టిపెట్టేశాడు. అంచేత నాకట్టే యేదిపడదని తెలుస్తా. అయినా కసీసం అయిదుకుంచాల ఉండ్రాళ్లు, 5 జల్లెళ్ళ జిల్లెడుకాయలు, ఆరుబిందెల పరమాన్నం నైవేద్యం చేయిస్తే మంచిదనుకుంటా! ఎందుకా ఆశ్చర్యమూ, భయమూ! తినలేనేమో అనా! మరేం ఫరవాలేదు!! ఇదే నారిక్వెస్టు. నీవుచాలా భక్తుడవు. నామాట పాటించాలి. తెలిసిందా! జాగ్రత్తగా నోటుచేసి, Advertise చెయ్యి! మరచిపోకు! ఏమైనాపరాకువడ్డావా అంటే నాపని పస్తేనమ్మా! మంచివేళకే వచ్చావు! అదుగో మానాన్నగారొస్తున్నారు. పన్నెండయింది. లే!"

నేను:—అయ్యా! వెంటనే దీన్ని పత్రికటిస్తా! మరేం ఫరవాలే! మీరేం భయపడకండి" అని నచ్చచెప్పి విఘ్నేశ్వరుని విమానం మీంచి విశాఖపట్నంబీచి కొచ్చావేశాను. చెప్పటం మరచా కాతగా రంతకుముందే వెళ్ళారట బ్రహ్మలోకం.

.............................................

ఆకలేస్తున్నాది. గబగబా కోమల విలాస్ (Komala vilas) లో దూరి ఫండాగాకేటేసి అక్కడ ఓగంట రెస్టుతీసుకున్నాను. రెండయింది కాఫీతాగి సిగరెట్టు ముట్టించుకోటానికి జేబులోచేయి పెట్టేసరికి వినాయకుని రిక్వెస్టును describe చేసిన గ్రంథం కనుపించింది. ఈరిక్వెస్టు (భోజనం) ఆడాళ్లు తీర్చాలిసిందే నని, నేర్పయిన నెరజాణ కు నెట్టేశా గ్రంథాన్ని పోస్టు ద్వారా.

ఏమండోయ్! వినాయకుని రిక్వెస్టు [illegible]య్యారండి! నెరజాణ నేర్పు గమనించండి! నాకు శెలవిప్పించండి! చంకలు గుద్దుతూ చదువండి! శలవ్! ఓం, ఓం!!!.

—నడిమింటి గుంపస్వామి.

## మోహిని.

మోహిని, కాలేజీనుంచి వచ్చి మేడమీదకు వెళ్ళి ఒక డ్రాయింగు పుస్తకము, రబ్బరుముక్క, ఒక పెనసలు తీసుకుని కుర్చీలో కూర్చుని డ్రాయరుమీద డ్రాయింగుపుస్తకము పెట్టి ఒకచిత్రం గీస్తూ, దృష్టిదానిమీద ప్రసరింపజేయుచు, మధ్యమధ్య రబ్బరుపెట్టి చెరుపుతోంది. శ్రీకళ హాళంగా వుండే సుకుమారత, కండ్లలో ఏదో అర్థంగాని తేజస్సు, బంగారు దేహచ్ఛాయ విశాలమైన వక్షస్థలం, తీర్చిన ముక్కు ఏమని వర్ణించను ఆచెలిని? ఆమెకాలము లోపోతనామాత్యుడు గనుక వుంటేఎట్లు వర్ణించే వాడో! ఆమెను వర్ణించ వేయినోరులు గల యాదిశేషుడైనా అలవిగాదు. కోమల హృదయం. సుగుణవతి ఇంటరు చదువుతోంది. అగదిలో అత్తరు, పన్నీరువాసనలు ఘుమ, ఘుమ,